## పద్మశాలి సంఘం కులస్తులు

# అన్ని రంగాల్లో ఎదగాలి

- ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలి..
- తాత్కాలిక నూతన కమిటీ ఎన్నిక..




ఇల్లందు,నవంబర్5(కెరటం ప్రతినిధి)

పద్మశాలి సంఘం కులస్తులు అన్ని రంగాల్లో ఎదగాలని జిల్లా అధ్యక్షులు మోత్కురి ధర్మారావు అన్నారు.ఆదివారం రొంపేడు చెక్ పోస్ట్ దగ్గర మామిడి తోటలో కూలబాంధవులు కలిసి సామూహిక వనభోజన కార్యక్రమాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ..సామూహిక వనభోజనాలతో ఐక్యత, స్నేహభావం పెంపొందుతుందన్నారు. పద్మశాలి సంఘం కులస్తులందరూ అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని, మరీ ముఖ్యంగా రాజకీయంగా ముందుకు రావాలన్నారు. సమాజంలో అందరినీ కలుపుకొని కులస్థుల అబివృద్ధి కోసం పాటు పడాలన్నారు. వెనుకబడిన వారిని గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గతంలో ఉన్న కమిటీ ఏకపక్ష నిర్ణయాలతో ఎన్నో సమస్యలు ఎదురవుతున్న ఎటువంటి ప్రయోజనం లేదన్నారు.పట్టణ, జిల్లా, రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్న రామ్ చందర్ కమిటీ అభిప్రాయం లేకుండా సొంత నిర్ణయాలతో ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సంఘం మద్దతు పలుకుతుందనడం సరికాదని మండిపడ్డారు. ఇందుకు సంఘం అందరి అభిప్రాయం మేరకు సమస్యల కొరకు పోరాడడానికి తాత్కాలిక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షులుగా గోచికొండ సత్యనారాయణ, గౌరవాధ్యక్షులుగా శంకర్ లింగం, గౌరవ సలహాదారులుగా సిరిమల్ల రమేష్, నరసయ్య, సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా దోమల మహేష్, ఉపాధ్యక్షులుగా రాజు, నరసింహరావు, కిషోర్, కార్యదర్శిలుగా సతీష్, రాధాకృష్ణ, శివకుమార్, సంజయ్, బిక్షపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా ఈశ్వర్, రాహుల్, రామచందర్, వెంకటరాజు, సురేష్, విశ్వనాథం, వెంకటేశ్వరరావులు నియమితులయ్యారు. అదేవిధంగా మహిళా కమిటీని సైతం ఎన్నుకున్నారు.ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు.







## ప్రజా ఆశీర్వాద సభతో

# వనమా గెలుపు తథ్యమైంది

- హాజరైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు
- కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపిన సీఎం కేసీఆర్
- ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో వనమాను గెలిపించాలి
- బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ
- రేగళ్ల పెద్ద తండా నుంచి భారీ సంఖ్యలో కదిలిన పార్టీ శ్రేణులు
- లావుడ్యా పూర్ణ ఆధ్వర్యంలో సభలో ఫుల్ జోష్

కొత్తగూడెం, నవంబర్05(కెరటం ప్రతినిధి)

కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యునిగా రానున్న ఎన్నికల్లో వనమా వెంకటేశ్వరరావును గెలిపించాలని కోరుతూ ప్రకాశం స్టేడియంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన ప్రజానీకాన్ని చూసి వనమా గెలుపు తథ్యమైందని, సీఎం కేసీఆర్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపారని, ఇదే స్ఫూర్తితో రానున్న ఎన్నికల్లో వనమాను గెలిపించాలని బీఆర్ఎస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ లావుడ్యా పూర్ణ అన్నారు. ప్రజా ఆశీర్వాద సభకు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ లావుడ్యా పూర్ణ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. సభకు లావుడ్యా పూర్ణ ఆధ్వర్యంలో రేగళ్ల పెద్ద తండా నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కదిలి వచ్చారు. లావుడ్యా పూర్ణ ఆధ్వర్యంలో సభలో ఫుల్ జోష్‌లో డాన్సులు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనమా గెలుపు ప్రజా ఆశీర్వాద సభతో నిరూపితమైందని, రానున్న ఈ 20 రోజులు ఇదే స్ఫూర్తితో శ్రమించి వనమాను మరోమారు అసెంబ్లీకి పంపాలని తెలిపారు.






## ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన రేగా..

కొత్తగూడెం, నవంబర్05(కెరటం ప్రతినిధి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని ప్రకాశం స్టేడియం నందు బిఆర్ఎస్ పార్టీ అధినేత సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరయ్యారు. తొలిత ప్రగతి మైదానంలో సీఎం కేసీఆర్‌కి ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి వారికి పుష్పగుచ్చాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం సభ ప్రాంగణానికి చేరుకుని ప్రజలను ఉద్దేశించి సీఎం కేసీఆర్ ప్రసంగించారు.



## ప్రజా ఆశీర్వాద సభలో

# కొల్లు పద్మ స్పెషల్ అట్రాక్షన్

- 1500 మంది మహిళలు, ప్రజలతో భారీ ర్యాలీ
- బతుకమ్మ చీరలను ధరించి రావడంతో స్పెషల్
- ప్రకాశం స్టేడియంకి మేళతాళాలు, డ్యాన్స్‌లు కదిలిన కొల్లు పద్మ
- కొల్లు పద్మ వెంట నడిచిన శ్రీనగర్ పంచాయతీ నాయకులు, కార్యకర్తలు



కొత్తగూడెం, నవంబర్05(కెరటం ప్రతినిధి)

ప్రజా ఆశీర్వాద సభలో ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఆదేశాలతో ఎంపీటీసీల సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అద్యక్షులు, శ్రీనగర్ సీనియర్ ఎంపీటీసి కొల్లు పద్మ ఆద్వర్యంలో సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలివచ్చిన మహిళలు శ్రీనగర్ పంచాయతీలో ఉన్న ఇందిరానగర్, సాయినగర్, శ్రీనగర్, నుండి అశోక్ నగర్ పంచాయతీ నుండి స్వచ్ఛందంగా సుమారు 1500 మంది ప్రజలతో తన ఇంటి దగ్గర నుండి ఇందిరానగర్ శ్రీనగర్ అయ్యప్ప ఆలయం వద్ద నుండి గణేష్ టెంపుల్ మీదుగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంకి ర్యాలీగా మేళతాళాలతో బయలుదేరి డ్యాన్స్‌లు వేస్తూ పాటలు పాడుతూ వెళ్ళారు. అందులో ఎంపీటీసీ కొల్లు పద్మ అంటే అది ఏ ప్రోగ్రాం అయినా ఎక్కువగా మహిళలకే ప్రాదాన్యత ఉంటుంది. కొత్తగూడెం నియోజకవర్గంలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగిన తన మార్క్ ఉంటుంది కొల్లు పద్మ వినూత్నమైన ఆలోచనతో మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మ చీరలను ధరించి రావడంతో ప్రోగ్రాంలో అందరితో కాకుండా స్పెషల్‌గా నిలిచారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ గ్రామ పెద్దలు, రైతు సమన్వయ సమితి కన్వీనర్ వట్టికొండ సాంబశివరావు, బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ గుర్రం బాబురావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, కొల్లు కొండలరావు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

